# నాతో రా..!

## -ఉరిటి సులేఖ

సముద్రతీరం. సరుగుడు పొదలు. పొడవాటి తీరం వెంబడి మంచినీటి రొయ్యల చెరువు. తొలకరి మొదలైన దగ్గర్నుండీ మా కష్టాలు మొదలవుతాయి. సీడ్ వేసామంటే కాపలా కుక్కల్లా తిరగాల్సిందే.

ఇక్కడో గుడిసె, అక్కడో గుడిసె. గుడిసె గుడిసెకీ మధ్య కిలోమీటరు దూరం. నా దగ్గర పనివాళ్లంతా ఈ గుడిసెల్లోనే ఉంటారు.



పీటర్, సీడ్ ట్రేడింగ్ డీలర్‌షిప్ తీసుకుని నెల్లూరులో వుంటున్నాడు. వారానికోసారి వాడిక్కడికి రావడం, రెండుసార్లు నే వెళ్లడంతప్ప ప్రస్తుతానికి నేనొంటరిగాడినే.

ఈమధ్య కొంచెం బిజీగా ఉండడంవల్ల పీటర్‌ని కలవలేదు. అయినా వారానికి మూడుసార్లు కలుస్తూనే ఉన్నాము.

నేనీ ప్రాంతాన్ని వదులుకోలేక పోవడానికి వేరే కారణం కూడా ఉంది. అది నన్ను తన కనుసన్నలతో కట్టిపడేసిన చుక్క!

పరువంలో వున్న చుక్క. లావణ్యానికి నిర్వచనంలా ఉంటుంది. అమాయకత్వానికి అడ్రస్‌లా వుంటుంది. గజనిమ్మపండులా నునుపయిన నిగారింపుతో కళ్లనిండా పడుతుంది. అరణ్యంలో చిక్కుకున్న చీకటిలా దట్టమయిన నల్లని జుట్టు, కడలి నురుగుపై తేటలా మోములో మెరుపు.

చుక్కని మొట్టమొదటిసారిగా నేజూసిన క్షణం నాకిప్పటికీ బాగా గుర్తు. సీడ్ వేసాక రొయ్యల చెరువుకి కాపలా తప్పనిసరి. వాచ్‌మెన్‌తోపాటు నేనూ పహారా కాస్తుంటాను. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా చెరువులో మందులు వేసి రొయ్యల్ని చంపేస్తారు. లేదా వలలు వేసి రొయ్యల్ని పట్టుకుపోతారు. అంతవరకూ పడిన శ్రమంతా వృథా! అందుకే బాగా మందుకొట్టి కాపలా కాస్తుంటాము.

ఓ రాత్రి ఇలానే నడుస్తూ ఓ చోట ఇసుకలో కూచున్నాను. అంతలో ఓ అమ్మాయి రొప్పుకుంటూ నా దగ్గరకు వచ్చింది. ఒక్కక్షణం నాకేం అర్థం కాలా. నే తేరుకునే లోపునే నాపక్కన కూచుని ''నన్ను కాపాడండి'' అంది.

''ఇంతకీ ఎవర్నువ్వు?'' అన్నాను.

''నా పేరు చుక్క. మాదీ పక్కూరే. మావాళ్లు నాకిష్టంలేని పెళ్లి చేస్తున్నారు. అందుకే పారిపోయి వచ్చేసాను'' ఆమె నా చేతులు పట్టుకుంది.



అడల్ట్స్ ఓన్లీ!

అసలే నాకు జాలెక్కువ. అందులోనూ అందమైన పడుచుపిల్ల. నన్ను హీరోలా భావించి రక్షించమంటోంది. ఇంకేం ఆలోచించకుండా అభయమిచ్చాను. పైనుండి మంచు కురుస్తోంది. పక్కనుండి సముద్రపు గాలి. భయంవల్ల ననుకుంటాను ఆమె చేతులు మరీ చల్లగా తగుల్తున్నాయి.


అంతలో వాచ్‌మెన్ అటుగా రావడం చూసి ఆమె మాకు కొంత దూరంలో వున్న గుడిసె వైపు పరుగెత్తింది. మర్నాడు మళ్లీ చుక్క కనిపించింది. ఆమె పగలంతా ఊళ్లో పని చేసుకుని రాత్రయ్యాక నన్ను చూట్టానికి తీరానికి వచ్చిందిట. ఊళ్లో నా ఇల్లెక్కడో ఆమెకు తెలీదంట. పాపం నాకు చాలా బాధ అన్పించింది. ఈ మత్తెక్కించే చల్లని వాతావరణంలో వెచ్చని పొందు కావాల్సిందే. అక్కడికి దగ్గర్లోనే నాకో పూరిల్లుంది. ప్రతి రోజూ ఊరి నుండి రావడం కష్టమవుతోందని ఒక్కోసారి ఇక్కడే ఉండిపోతుంటాను.

ఈ రాత్రికి ఎలా అయినా చుక్క నా సొంతం కావాలి.

చుక్కని చూస్తుంటే నా మనసు వశం తప్పుతోంది. ఆమె నన్ను అనుసరించింది.

మేం ఇంటివైపు వెళ్తున్నాం. అంతలో ''అయ్యగారూ! తొందరగా రండి'' చెరువు గట్టు దగ్గర్నుండి వాచ్‌మెన్ అరుపు వినిపించింది. నేనటుగా పరుగెత్తాను. ఎవరో అల్లరిమూక వలలు వేసే ప్రయత్నంలో పట్టుబడ్డారు. నా అదృష్టం బాగుంది. పంటకి ఏం కాలేదు. తర్వాత నేను మరో నలుగురు మనుష్యులు కలిసి గస్తీ తిరిగాము.

చుక్కని కలవడం కుదరలేదు. ఇప్పటికి పరిస్థితి కొంత నిమ్మళించింది. ఇక ఎటువంటి బెడదా లేదని నిర్ధారించుకుని చుక్కతో అనుభవాన్ని ఊహించుకుంటుంటే ఇదిగో ఈ ఫోన్‌కాల్. హైదరాబాద్ నుండి అన్వర్ వచ్చాడంట. ఇద్దరూ కలిసి రేపు రాత్రి ఇక్కడికి వస్తున్నట్లు పీటర్ ఫోన్ చేసాడు.



**Aకార్టూన్**

కాంభోజరాజు కథయినా, కామసూత్ర అయినా ముగ్గురం చూసేవాళ్లం. కింగ్‌ఫిషర్ అయినా రాయల్ ఛాలెంజ్ అయినా సమానంగా పంచుకునేవాళ్లం.

అల్లాంటి వాళ్లని ఇప్పుడు రావద్దని ఎట్లా చెప్పగలను? మా అన్వర్‌కి కొంచెం ఈస్తటిక్ వ్యూస్ ఎక్కువ. వాడో సౌందర్య పిపాసి. సాహిత్యాభిలాషి. అందుకే వాడు రెడ్‌సైటిని ఇష్టపడతాడు. ''ఇదేంట్రా?'' అంటే ''అక్షరాల్ని పట్టించుకోకపోతే ఎర్ర రాత్రి కదరా'' అంటాడు.

పీటర్‌కి మాత్రం పీటర్ స్కాచే. నేను ట్రీట్ ఇచ్చేటప్పుడు మాత్రం రాయల్‌గానే వుంటుందని రాయల్ ఛాలెంజ్‌నే కావాలంటారిద్దరూ!

★★★

మావాళ్లొచ్చేసారు. మా పూరింటి స్వర్గంలో మూన్‌లైట్ డిన్నర్. నాకు పూర్వంలా తాగాలనిపించడంలేదు. చుక్క అధరాల మధువులు గ్రోలాలని, నయనాల కాంక్షని ఆస్వాదించాలని వుంది.

నా దాహం ఈ రౌండ్స్‌తో తీరేదికాదు. నా చిన్ని ప్రపంచమంతా చుక్క. నా గుండెని బరువు చేసేస్తూ చుక్క. నరాలు జివ్వుమంటున్నాయి. రక్తం ఉరకలు వేస్తోంది. నా కోర్కెని చల్లార్చేది ఆ చక్కని చుక్క మాత్రమే.

వీళ్లిద్దరూ నా శృంగార సామ్రాజ్యంలోకి తొంగి చూసారన్నమాట. అయినా ఇదెలా సాధ్యం? గది తలుపులు నేనే వేసానే! నేనింకా ఆలోచనలో నుండి తేరుకోకమునుపే పీటర్ ఆరంభించాడు.
''ఆ తర్వాత స్వర్గపు జారుడు బల్లల మీద జారుతున్నట్టుంటుంది. అప్సర జాగింగ్ చేస్తుంటే బ్యాటింగ్ చేస్తున్నట్టుంటుంది.''

నేను తాగుతున్నట్లు నటిస్తూ వాళ్ల గ్లాసుల్లో పోస్తున్నాను. నాలుగు రౌండ్లు పూర్తయ్యాయి. మావాళ్లు స్పృహ తప్పారు. ఇద్దర్నీ వేర్వేరు గదుల్లోకి పంపేసి బయట తాళాలు వేసాను. హాయిగా ఆ రాత్రి గడిచింది.

రెండో రాత్రి అచ్చం ముందు రాత్రికి మల్లే స్వర్గపుటూయల్లో ఊయలలూగాను.

మూడోరాత్రి ఎప్పట్లానే ముగ్గురం కూచున్నాము. నేను గ్లాసుల్లో లిక్కర్ పోసాను.

తాపాన్ని తాళలేక వలువల్ని జారవిడుస్తున్న కన్నెపిల్లలా నగ్నంగా అయిస్ క్యూబ్ మధువు మధ్య తుళ్లుతూ.

అయిదు రౌండ్లు పూర్తయ్యాయి. వాళ్లిద్దర్లో ఏమార్పు లేదు. అన్వర్ అనవసరంగా నవ్వడంలేదు. పీటర్ ఇంగ్లీష్ మాట్లాడడంలేదు. అంటే వాళ్లకి మందు కిక్కివ్వలేదు. నాకేం అర్థం కావట్లా. ఎలా? ఓవైపు టైమయిపోతోంది. చుక్క వచ్చేస్తుంది. ఏం చేయాలి?

''ఒరేయ్! సీసాలు ఖాళీ అయిపోయాయి. ఇక పడుకోండి''

''మాకు నిద్ర రావడంలేదు. అయినా మేం లేచేటప్పటికి నువ్వెళ్లిపోతున్నావు. ఈ రాత్రి మాకు కంపెనీ ఇవ్వాల్సిందే'' ఇద్దరూ పట్టుబట్టారు.

''ఒరేయ్! ఈ పరిసరాలు, వాతావరణం చాలా బాగున్నాయిరా. అక్కడ ఉద్యోగం మానేసి ఇక్కడే ప్రశాంతంగా ఉండిపోవాలని వుంది'' పీటర్ అన్నాడు.

''నువ్వు చెప్పింది కరెక్ట్. ఇక్కడ పరిసరాలే కాదు. కలలు కూడా కన్నెపిల్లలంత కమ్మని అనుభవాన్ని మిగులుస్తున్నాయి'' అన్వర్ అందుకున్నాడు.

''నాకు ప్రతి రాత్రీ ఓ కలొస్తుంది. ఆ కలలో ప్లాటినమ్ తీగలాంటి పరువాల పాప, పసిడి పాత్రతో అమృతాన్ని అందిస్తుంది. తన బిగి కౌగిలిలో నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. ఆమె కొంటెనవ్వుతో నన్ను కవ్విస్తుంది. ఆమె కొనగోటి కొసల విద్యుత్తుతో నా అణువణువూ జివ్వుమంటుంది. సూదంటు రాయిలా నేనామెని అతుక్కుంటాను.

ఆమె కురుల చివరల్ని కుంచెలుగా చేసి అనురాగ వర్ణంలో మంచి భావగీతాలు చిత్రిస్తున్నట్లు నా ఒళ్లంతా గిలిగింతలు పెడుతుంది. తన నాలిక కొసని నా అధరాలపై నాట్యం చేయిస్తుంది. అదో వింత అనుభవం. ఆ తర్వాత...

''నే చెప్పనా?'' అన్నాడు పీటర్.

అంటే వీళ్లిద్దరూ నా శృంగార సామ్రాజ్యంలోకి తొంగి చూసారన్నమాట. అయినా ఇదెలా సాధ్యం? గది తలుపులు నేనే వేసానే! నేనింకా ఆలోచనలో నుండి తేరుకోకమునుపే పీటర్ ఆరంభించాడు.

''ఆ తర్వాత స్వర్గపు జారుడు బల్లల మీద జారుతున్నట్టుంటుంది. అప్సర జాగింగ్ చేస్తుంటే బ్యాటింగ్ చేస్తున్నట్టుంటుంది.''

''ముందా వర్ణనలు ఆపి చెప్పేదేదో చెప్పి తగలడు'' ఇరిటేటింగ్‌గా అన్నాను.

## A జోక్స్

### తెలిసింది

అమెరికా అమ్మాయి లత, శేఖర్‌ని పెళ్లి చేసుకుంది. ఫస్ట్‌నైట్ అయిన తెల్లారి ఆమె చుట్టూ చేరారు ఫ్రెండ్స్.

''ఎలా జరిగిందే?'' అడిగింది ఫ్రెండ్.

''ఇండియాలోని మగవాళ్లు లేడీస్‌ని దేనిలోనూ పైకి రానివ్వరని విన్నాను. చివరకు బెడ్‌రూంలో కూడా అంతేనని రాత్రే తెలుసుకున్నాను'' డల్‌గా చెప్పింది లత.

**-చందూ వంశీ** (నంద్యాల)

★★★

### రేప్

కోర్టులో విచారణ జరుగుతోంది. ఒక స్టేజి నటి బోనులో వుంది. లాయర్ ప్రశ్నిస్తున్నాడు.

''నీ తోటి నటుడు నిన్ను అతి దారుణంగా రేప్ చేశాడన్నది నీ వాదన. నిజమేనా?''

''నిజమే''

''ఆ రేప్ ఏ తేదీన జరిగిందో చెబుతావా?''

''యస్ సర్.. జనవరి 5వ తేదీ సాయంత్రం, ఫిబ్రవరి 20 ఉదయం, మార్చి 9వ తేదీ రాత్రి, ఏప్రిల్ 30 ఉదయం జరిగింది సార్''

**-గుత్తుల శ్రీనివాసరావు** (దొంతికుర్రు)

# పాషన్‌లో ఫస్ట్- టీషర్ట్

ఎన్నిరకాల కొత్త దుస్తులు వస్తున్నప్పటికీ తన స్థానాన్ని కోల్పోకుండా అప్పటికీ, ఇప్పటికీ చిరస్థాయిగా నిలబడిన కొన్ని అందమైన దుస్తులు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనది టీ షర్టు!

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఈ టీ షర్టులు రంగ ప్రవేశం చేశాయి. నేడవి దుస్తులలో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. మన దేశంతోపాటు ప్రపంచమంతటా బిలియన్ల కొద్దీ టీషర్టులు స్త్రీ పురుషులు వీటిని అత్యంత ఆసక్తిగా ధరిస్తున్నారు.

తొలిరోజుల్లో అండర్‌గార్మెంట్‌గా ఆరంభించబడిన టీ షర్టు క్రమేపీ ప్రస్తుత ఆకారం ధరించి ఛాతిపైకి ఎగబాకింది. నగరాల్లో, పట్టణాల్లో, పల్లెల్లో ఎక్కడ చూసినా ఇవి అందాల హరివిల్లుల్లా నేడు విలసిల్లుతున్నాయి. ఇంగ్లాండ్‌లో నావికులు తప్పనిసరిగా తమ చొక్కాల క్రింద పొట్టి చేతులున్న దుస్తులు ధరించాలని ప్రభుత్వం నిర్బంధాన్ని విధించింది. వాటినే మనం బనీన్లు అంటాం. వారి భుజాల క్రింద వుండే వెంట్రుకలు కనిపిస్తూ రోత కలిగిస్తూ వుండడంవలన ప్రభుత్వం ఈ నిబంధనను విధించింది. అప్పట్లో పనివారు టీ పాకెట్లు వున్న పెట్టెలను ఓడల నుంచి క్రిందికి దించేటప్పుడు కేవలం అండర్‌వేర్‌లను మాత్రమే ధరించేవారు. అప్పుడు కొన్ని కొత్త షర్టులకు రూపకల్పన జరిగింది. అవే ఇప్పటి టీషర్టులు. టీ పనివారు ధరించినవి కాబట్టి వాటికి టీ షర్టులు అనే పేరు వచ్చింది.



1913లో అమెరికా నావికాదళంవారు వెంట్రుకలను కప్పిపుచ్చడంకోసం సన్నటి మెడ, పొట్టి చేతులుగల తెల్లటి దుస్తులను తయారుచేయించి నావికులందరికీ ఇచ్చారు. అవే టీ షర్టులు. 1930 సంవత్సరం నాటికి అనేకమంది దుస్తుల తయారీదారులు టీ షర్టులను తయారుచేసి భారీ ఎత్తున అమ్మకాలు సాగించారు. అమెరికాలో సైనికులు వీటిని తడి ఆరడంకోసం హేంగర్‌లకు తగిలించేవారు. అప్పుడవి ఇంగ్లీషు అక్షరాల్లో టీవలె కనిపించేవి. అందువలన వాటికి టీ షర్టు అనే పేరు వచ్చిందని అంటుంటారు.

అన్నిరంగాల్లోని సైనికులు, అనేక వాతావరణాల్లో ఎంతో శ్రమ పడుతూ ఎండకు కృంగిపోతూ చలికి వణుకుతూ తమ కర్తవ్యాన్ని నిర్వహించేవారు. వారికి టీ షర్టులు ధరించడం ఆ వాతావరణానికి అనువుగా వుండేది. వాటిని ఉతకడం తేలిక. ఎప్పుడూ చూడ్డానికి శుభ్రంగా వుంటాయి. సైనికులకు ఇవంటే అమితమైన ప్రేమ. అవి చిరిగిన తర్వాత కూడా వాటిని వారు వదలకుండా తమ బూట్లను తుడవడానికి, బెల్టులు శుభ్రం చేసుకోవడానికి ఉపయోగించేవారు. అవి వారికి దిండ్లువలే ఉపయోపడడమే కాకుండా బ్యాండేజీలుగా కూడా వినియోగబడేవి.

మొదట్లో వాటిని ఎక్కువగా పురుషులే ధరించి ఠీవిగా నడిచేవారు. 1959 సంవత్సరంలో సినీ నటీమణులు టీ షర్టులు ధరించి తమ అందాన్ని మరింతగా ప్రదర్శించుకునేవారు. అది చూసి ఇతర రంగాల్లోని అనేకమంది మహిళలు వాటిపట్ల ఆకర్షితులై వాటిని ధరించసాగారు. వ్యాపారవేత్తలు టీషర్టులను కూడా తమ ప్రచారానికి విరివిగా వాడుకోసాగారు. తమ సబ్బులను, పాదరక్షలను, ఫ్యాన్సీ సామాన్లను వాడి సుఖ సంతోషాలను పొందండి అంటూ వీటిపై ప్రచారాలు చేస్తున్నారు.

కొన్ని రాజకీయ పార్టీలు సహితం తమ పార్టీ కార్యకర్తలకు, తమ పార్టీపేరు సింబల్‌ను అందంగా వేసి అందజేస్తున్నాయి. వేలాది రూపాయలు ఖర్చుపెట్టి బోర్డులు వ్రాయించి

**1959 సంవత్సరంలో సినీ నటీమణులు టీ షర్టులు ధరించి తమ అందాన్ని మరింతగా ప్రదర్శించుకునేవారు. అది చూసి ఇతర రంగాల్లోని అనేకమంది మహిళలు వాటిపట్ల ఆకర్షితులై వాటిని ధరించసాగారు.**

ప్రచారం చేసే బదులు కార్యకర్తలు ధరించిన టీ షర్టులవలన ఆ పార్టీలకు విశేష ప్రచారం జరుగుతోంది. కొన్ని అతి పెద్ద యూనివర్శిటీలలో కొందరు సీనియర్ స్టూడెంట్లు తమ యూనివర్శిటీ మ్యాప్‌గల టీ షర్టులను ధరిస్తూ వుంటారు. అందువలన కొత్తగా వచ్చిన విద్యార్థులకు తమ కాంపస్‌లకు దారి సులభంగా తెలుస్తుంది. ప్రస్తుతం అనేక ఆఫీసుల్లో పని చేస్తున్న మహిళలు టీ షర్టులను ధరిస్తున్నారు. ఇవి వారికి ఎంతో సౌకర్యంగా ఉంటున్నాయి.

స్టాంపులు, పెన్నులు, అగ్గిపెట్టెలు, పిక్చర్ పోస్టర్లు, కార్డుల సేకరణతోపాటు నేడు ఈ టీషర్టుల సేకరణ కూడా అనేకమంది యువతీ యువకులు చేస్తున్నారు. అమెరికాలోని నేషనల్ మ్యూజియంలోని డివిజన్లలో అందమైన రకరకాల టీ షర్టులు పదిలపరిచారు.

**-కొడిమెల శ్రీరామమూర్తి**

---

సరిగ్గా అప్పుడే చూసాను. మనీప్లాంట్ పాట్‌లో ఇంకిపోతున్న లిక్కర్‌ని. అంటే వీళ్లిద్దరూ ఈ రోజు తాగలేదన్నమాట. ఎందుకిలా? చుక్క వచ్చేస్తుందనే టెన్షన్ ఓవైపు, వీళ్లకి తెలిసిపోయిందేమో అన్న అనుమానం మరోవైపు. పీటర్ చెప్తున్నాడు.

''నువ్వా అమ్మాయితో కలసి స్వర్గపు ద్వారాలు తెరుస్తావు. ఆనందపు అంచుల్లో ఓలలాడతావు. ఆ అమ్మాయి వెళ్తూ వెళ్తూ వెనక్కి చూసి ''నాతోరా'' అని పిలుస్తుంది. నువ్వు వెళ్లాలనే అనుకుంటావు. కానీ ఏదో శక్తి నిన్ను వెనుకనుండి లాగేస్తుంది. వెంటనే నీకు మెలకువ వచ్చేస్తుంది. అవునా?''

''అబ్‌సొల్యూట్లీ పీటర్! అయినా నీకిదంతా ఎలా తెలుసు?''

''తెలీడమేమిటి? ప్రతి రాత్రి నే కంటున్న కల?''

''ఇంక మీ నటన చాలురా. మీకంతా తెలిసిపోయింది. దాచి లాభంలేదు. ఆ అమ్మాయి చుక్క. నా ప్రాణం'' అన్నాన్నేను.

''ఎంట్రా? ఆ అమ్మాయి నీకు తెల్సా?'' ఆశ్చర్యపోయారిద్దరూ. వాళ్ల తీరు చూస్తుంటే అబద్ధమాడుతున్నట్లులేదు. అంటే...?

సమయం పన్నెండయినట్టు అన్వర్ వాచ్ అరుస్తోంది. సరిగ్గా అప్పుడే గుమ్మంలో చుక్క. మమ్మల్ని ముగ్గుర్నీ చూసి 'నాతో రా' అంటూ వెనక్కి తిరిగింది. నేను గట్టిగా అరుస్తూ ఆమె వెంట పరుగెత్తాను.

★★★

''మూర్తీ!'' అన్వర్, పీటర్ గట్టిగా అరుస్తూ చీకట్లో పరుగెత్తారు. ఆ అరుపుకి వాచ్‌మెన్ అక్కడికొచ్చాడు.

''ఏంటి బాబూ! ఏమైంది? మీరెవరు? ఎక్కడికొచ్చారు?''

''అవన్నీ తర్వాత. ముందు వాడ్ని పట్టుకో. చుక్క వెనుక పడుతున్నారు?'' అరిచారిద్దరూ.

''మీరేం మాట్లాడుతున్నారు బాబూ. చుక్కా... ఎవరు? ఆ పక్కూరి పిల్లా! అదిక్కడేంటి? రెండేళ్ల క్రితమే ఏట్లో పడి చచ్చిపోయింది''

''ఆ...! అ...అయితే మరి...మరి, మూర్తి ఎక్కడికి పరిగెడుతున్నాడు?'' చెమట్లు పడుతుంటే వణుకుతూ అన్నారిద్దరూ.

''మూర్తిబాబుగారా? ఆయన మీకెలా తెలుసు? అయినా ఆయన చనిపోయి మూడురోజులవుతోంది!''

స్తన్నయిపోయారిద్దరూ.

వాచ్‌మెన్ మాటలింకా వాళ్ల చెవుల్లో రింగుమంటున్నాయి.

★